ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనల వెల్లువ

ఆవునూర్ పాఠశాలలో రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ముస్తాబాద్, అక్టోబర్17 : వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆన్యువల్ స్టూడెంట్స్ కాంపిటీషన్ ఈవెంట్-2024 రాష్ట్రస్థాయి పోటీలో రాణించిన ఆవునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం పాఠశాల హెచ్ఎం మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మద్దికుంట లక్ష్మణ్ మాట్లాడుతూ, 'కుటుంబాన్ని సంరక్షించే పనికి మహిళలకు వేతనం చెల్లించవచ్చా! వివరించండి' అనే అంశంపై వ్యాసరచన (గ్రూపు) పోటీలో ఎండీ బుష్రా, ఏర్పుల దేవిక, బత్తుల నిఖిల్ సాయిలు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందారన్నారు. అలాగే, 'చిన్న కుటుంబం ఒక వరం శాపం కాదు, ఉమ్మడి కుటుంబంతో విభేదించండి' అనే అంశంపై డిబేట్ (గ్రూప్) పోటీలో బండి అశ్విత, గంగాడి స్నేహిత, రేగుల సాహితీలు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారని తెలిపారు. ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.12 వేలతో పాటు ప్రశంసా పత్రం, ద్వితీయ స్థానాన్ని పొందిన ఒక్కొక్కరికి రూ.10 వేలతోపాటు ప్రశంసా పత్రం, గైడ్ టీచర్‌రు ప్రశంసా పత్రాన్ని వారధి ఫౌండేషన్ అందించినట్లు పేర్కొన్నారు. రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా నిర్వహించిన ఈ ఆన్లైన్ మీటింగ్‌కి స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ వీవీఎస్ లక్ష్మణ్ ముఖ్యవక్తగా హాజరై ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, న్యాయ నిర్ణీతలు హాజరైనట్లు హెచ్ఎం తెలిపారు. కాగా, విద్యార్థులు, గైడ్ టీచర్‌ను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. అలాగే, విద్యార్థులు, హెచ్ఎం, గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి రమేశ్ జిల్లా కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

లబ్ధిదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 17: ప్రభుత్వం, అధికారులు స్పందించి డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ కోరారు. ఈ మేరకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు గురువారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తమకు కేటాయించిన ఇండ్లలో నివాసముండేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిం దం కళను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో లబ్ధిదారుల కోసం 1800 ఇండ్లను నిర్మించగా పారదర్శకంగా లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. శాంతినగర్ పరిధిలో నిర్మించిన ఇండ్లలో ఎన్నికల కోడ్, అసంపూర్తి పనుల కారణంగా ఇండ్ల కేటాయింపు వాయిదా వేశామన్నా రు. శాంతినగర్‌లో వంద డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎస్సీలకు కేటాయించగా, మిగిలిన 105 డ్రా పద్ధతిలో ఎంపికైన వారికి ఇవ్వాలని పాలకవర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆయా ఇండ్లలో కి వెళ్లిన లబ్ధిదారులను పోలీసులు, అధికారులు ఇండ్లు ఖాళీ చేయాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం, కలెక్టర్ స్పందించి కేటాయించిన ఇండ్లలో లబ్ధిదారులుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి పాలకవ ర్గం కృషి చేస్తుందని, ఎవరూ అధైర్య ప డొద్దని భరసానిచ్చారు. ఇక్కడ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులున్నారు.

సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు

చందుర్తి పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి, అక్టోబర్ 17: సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌ను గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, వారి సమస్యలపై ఆరా తీశారు. ఇక్కడ సీఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బాపు, సిబ్బంది ఉన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: సోషల్ మీడియా వేదికగా మహిళలు, విద్యార్థులపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో విద్యార్థులను వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లు క్రియేట్, హ్యాక్ చేసి అసభ్యకర వీడియోలు, ఫొటోలు పంపిస్తున్నట్లు ఫిర్యాదులు ఎక్కవగా వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి పోస్టులను పోస్టుచేసి, షేర్ చేసినా తీవ్ర నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి వాటిపై జిల్లా పోలీస్‌శాఖ ఎప్పటికప్పుడు నిఘా పెడుతుందని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు నిర్భయంగా జిల్లా షీటీం 8712656425కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

పీఆర్టీయూ గౌరవాధ్యక్షుడిగా నీలి శ్రీనివాస్

గౌరవాధ్యక్షుడు నీలి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: జిల్లా పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడిగా నీలి శ్రీనివాస్ గురువారం ఎంపికయ్యారని అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ రాష్ట్ర బాధ్యులు చిప్పయాదగిరి, కార్యదర్శి ఎడ్ల కిషన్, గుర్రం దేవదాసు, పోకల ఆనంద్, శ్రీనివాస్, పూర్ణచందర్ తదితరలున్నారు.

TRINITY
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
NAAC Accredited, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
WANTED FACULTY
The Qualified & Experienced candidates can approach the Campus directly (or) send your Resume to officetcek@gmail.com for the following positions.

Position	Department	Qualification
Assistant Proffesors	CSE, CSM, AI&ML, EEE, ECE, Mechanical	M.Tech (60% Above) (or) Ph.D
	English, Maths, Physics, Chemistry & MBA	PG (60% Above)
Non Teaching	Lab Assistants for CSE, EEE, ECE & MECH	B.Tech (60% Above)
	Computer Operators	UG (or) PG with Higher Type
	Office Attenders & Aayas	7TH AND ABOVE

* Qualification & Discipline as per AICTE & JNTUH Norms.
* Attractive Salary will be offered for deserving Candidates.
Sd/- Secretary & Correspondent
Bandarikunta, Peddapalli & Near Bommakal Flyover, Karimnagar
Contact No's: 73969 03383, 95508 81199 send resume to: officetcek@gmail.com

కన్నులపండువగా రథోత్సవం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 17: శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రథోత్సవం కన్నుల పండువగా సాగింది. జిల్లా నలుమూల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రథోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు చేశారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. పట్టణ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

లింగన్నపేటలో గరుడ వాహన సేవ

గంభీరావుపేట, అక్టోబర్ 17: మండలంలోని లింగన్నపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గరుడ సేవను గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు పురవీధుల గుండా గరుడ సేవపై నుంచి దర్శనమిచ్చారు. గోవిందం నామస్మరణతో గ్రామం మార్మోగింది. చిన్నారుల కోలాటాలు, మంగళహారతులతో మహిళలు స్వామివారి సేవకు ఘన స్వాగతం పలికారు.

కమనీయం.. వేంకటేశ్వరస్వామి కల్యాణం

గంభీరావుపేట, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి-పద్మావతి అమ్మవారి కల్యాణోత్సవంలో భాగంగా ఎదుర్కోలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలు ఘనంగా జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి స్వామి వారిని పురవీధుల్లో సేవపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు.

గంభీరావుపేట : స్వామి వారిని పెద్దసంఖ్యలో దర్శించుకుంటున్న భక్తులు

గంభీరావుపేట : స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

సిరిసిల్ల శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, తదితరులు

వైభవంగా శివకేశవుల రథోత్సవం

ముస్తాబాద్, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని శ్రీశివకేశవ ఆలయాల్లో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య వైభవంగా సాగింది. గురువారం దేవదేవుల ఉత్సవ మూర్తులను అలంకరించిన రథంపై దేవతతామూర్తుల విగ్రహాలను చేర్చి ఊరేగించారు. మహిళా భక్తులు మంగళహారతులు కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో భక్తుల కీర్తనలు, మహిళల కోలాటం మధ్య రథోత్సవం నిర్వహించారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ ఎలుసాని దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, భక్తులున్నారు.

పిడుగుపాటుకు కౌలు రైతు మృతి

నర్సింలు(ఫైల్)

ఎల్లారెడ్డిపేట,అక్టోబర్ 17: తెల్లవారుజామున పిడుగుపాటుతో కౌలు రైతు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి బండలింగంపల్లికి చెందిన కౌలు రైతు కామిడి నర్సింలు(48) గురువారం కౌలుకు తీసుకున్న పొలం వద్ద బర్రె పాలు తీసుకొచ్చేందుకు రోజులాగే వెళ్లాడు. పశువులకు తొట్టిలో నీళ్లు తీస్తుండగా పిడుగుపాటతో నర్సింలు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ట్రెయినీ ఎస్ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది వివరాలు సేకరించారు. ఈ మేరకు నర్సింలు భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

ఏటీఎం దొంగ పట్టివేత

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: ఏటీఎం దొంగతనానికి యత్నించిన వ్యక్తిని ఐదుగంటల వ్యవధిలో పట్టుకున్నట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంను గుర్తుతెలియని వ్యక్తి సుత్తితో పగులగొట్టి దొంగతనానికి ప్రయత్నంచాడు. వీలుకాకపోవడంతో ఏటీఎం రూంలోని సీసీ కెమెరాలను పగలగొట్టాడు. సీసీ కెమెరాల సహాయంతో చోరీకి యత్నించింది కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆకుబత్తిని శ్రీకాంత్‌గా గుర్తించినట్లు సీఐ పేర్కొన్నారు. ఐదుగంటల్లోనే నిందితుడుని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

లారీ ఢీకొని తెగిపడిన విద్యుత్ వైర్లు

వేములవాడ రూరల్, అక్టోబర్ 17: వేములవాడ మండలం ఆరెపల్లి గ్రామంలోని వేములవాడ-కరీంనగర్ రహదారిపై విద్యుత్ వైర్లను లారీ ఢీకొనడంతో రోడ్డుపై తెగిపడగా ప్రమాదం తప్పింది. కొదురుపాక నుంచి వేములవాడ వైపు కట్టెల లోడ్‌తో వస్తున్న లారీ ఆరెపల్లి వద్ద రోడ్డు పైన విద్యుత్ వైర్లను తాకగా, తెగి కిందపడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం సెస్ అధికారుల సహకారంతో విద్యుత్ వైర్లను పునరుద్ధరించారు.

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విధానంలో మార్పు

కలెక్టరేట్, అక్టోబర్ 17 : 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థుల పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల నమోదుకు సంబంధించి నూతన విధి విధానాలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈపాస్ వెబ్‌సైట్‌లో మార్పు చేసినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులా ల అభివృద్ధి అధికారి మెట్టు విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం ప్రతి అర్హుడైన విద్యార్థి పేరు ఎస్సెస్సీ మెమోలో ఉన్న విధంగానే ఆధార్‌లో ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయ పరిమి తి రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ పాస్‌లో నమోదు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని ఆమె వెల్లడించారు.

మానేరులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: మానేరు వాగులోని కరకట్టవద్ద గుర్తుతెలియని శవం గురువారం లభ్యమైనట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 45సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు. కాగా మృతుడి మెడలో తెలుపు, పసుపు రంగు దారం, కుడి చేయికి రాగి కడెంతో మెరూన్‌కలర్ డ్రాయర్ ధరించి ఉన్నట్లు వివరించారు. మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ దవాఖాన మార్చరీలో భద్రపరిచినట్లు వెల్లడించారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: విద్యార్థులు కళోత్సవాల పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు తీసుకురావాలని సమగ్రశిక్షణ కోఆర్డినేటర్ శైలజ ఆకాంక్షించారు. సిరిసిల్ల పట్టణంలోని సినారె కళామందిరంలో జిల్లా సమగ్రశిక్షణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కళోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. రెండు రోజులపాటు ఆరు రకాల పోటీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రెండోరోజు జిల్లా వ్యాప్తంగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ నిర్వాహకులు బాల్‌రెడ్డి, కాపిల్ల నరేశ్, శంకరయ్య, దేవేందర్ తదితరులున్నారు.

వర్షం.. తడిసిన ధాన్యం

వెంకటాపూర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 17: వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసిముద్దయ్యిందని రైతులు ఆవేదనతో తెలిపారు. గురువారం తెల్లవారుజామున, సాయంత్రం సమయంలో కురిసిన వర్షంతో కల్లాల్లో పోసిన ధాన్యం తడిసిపోగా ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. వెంకటాపూర్, పదిరలోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

కోనరావుపేట, అక్టోబర్ 17: మండలంలోని పలు గ్రామాలలో సాయంత్రం వేళలో చిన్నపాటి వర్షం కురిసింది. దీంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవడంతో పాటు పత్తి తీసే రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగింది. వరి కోత దశలో నేలవాలడంతో మిషన్ సాయంతో కోయడానికి ఇబ్బందిగా మారింది.

చందుర్తి, అక్టోబర్17. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సాయంత్రం వర్షం కురిసింది. చందుర్తిలో ధాన్యాన్ని కేంద్రాలు, కల్లాలు, రోడ్ల వెంట రాసులుగా ధాన్యం తడిసింది. తడిసిన ధాన్యాన్ని రైతులు కోరుతున్నారు.

సన్నం రకం వడ్లకు బోనస్ అందిస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మామిడిపల్లిలో ధాన్యం తూకం వేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, అక్టోబర్ 17: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర కల్పిస్తూ, సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ అందజేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో ఐకేపీ, నిజామాబాద్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మాట్లాడారు. సాంకేతిక సమస్యలతోనే రైతులకు రుణమాఫీ కాలేదని, రేషన్‌కార్డు లేనివారికి కూడా రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తావించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, డీఆర్డీవో శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఏపీఎం రాకేశ్, సింగిల్ విండోచైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ భూంరెడ్డి, సీఏ లక్ష్మణ్, సాగర్, సీసీలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కోనరావుపేట, అక్టోబర్ 17: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. నిజామాబాద్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించారు. సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గన్నీ బ్యాగుల స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వసంత లక్ష్మి, పౌరసరఫరాల మేనజర్ రజిత, జిల్లా సహకార శాఖాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 17: తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ బండి దేవదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబులాపూర్, గండిలచ్చపేట గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకోని మద్దతుధర పొందాలని కోరారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ వెలుమల స్వరూప, తసీల్దార్ జయంత్‌కుమార్, వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, అక్టోబర్ 17: మండలంలోని నిమ్మపల్లి, జై సేవాలాల్ భూక్యారెడ్డి తండా, అజ్మీరా తండా, గొల్లపల్లి, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో శేషాద్రి ప్రారంభించారు. రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ఏపీఎం రాకేశ్, సీసీలు శోభారాణి, జనార్దన్, పంచాయతీ కార్యదర్శి అనిల్, సీసీలున్నారు.

వాల్మీకి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

కలెక్టరేట్ : మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, అక్టోబర్ 17 : ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వాల్మీకి జయంత్యుత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆది కవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనే దానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి రాజమనోహర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాంరెడ్డి, సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ చౌక్, అక్టోబర్ 17: ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయలంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళర్పించి, మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించాలని సూచించారు. ఇక్కడ జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 17: సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, కౌన్సిలర్లు బొల్గం నాగరాజు, పాతూరి రాజిరెడ్డి, గెంట్యాల శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 17:17వ పోలీస్ బెటాలియన్ సర్దాపూర్‌లో వాల్మీకి మహర్షి చిత్రపటం వద్ద అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అసిస్టెంట్ కమాండెంట్ ఉదయభాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేట, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని బోయ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘ అధ్యక్షుడు మండ్ల బాలయ్య, సభ్యులు పెంటయ్య, లక్ష్మణ్, కిష్టయ్య, నర్సింహులు, శ్రీనివాస్, హనుమాండ్లు ఉన్నారు.

వేములవాడ, అక్టోబర్ 17: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కార్యాలయ ఉద్యోగులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

వేములవాడ టౌన్, అక్టోబర్ 17: శ్రీరాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయుడు తిగుళ్ల శ్రీకాంత్, సంస్కృత విద్యా సంస్థల పర్యవేక్షకుడు శ్రీనివాస్‌శర్మ, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపన్యాసకుడు డాక్టర్ ప్రకాశ్,వివి రామకృష్ణ, భక్తర్, డాక్టర్ సందెవేని తిరుపతి, వనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి రూ.15 కోట్ల మంజూరు

వేములవాడ, అక్టోబరు 17 : వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో పలుచోట్ల రహదారులు, వంతెనల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లను మంజూరు చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం తెలిపారు. నిధుల కేటాయింపుపై సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

దీపావళి కానుకగా డీఏ ఇవ్వాలి

వేములవాడ, అక్టోబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగులకు దీపావళి కానుకగా డీఏ ప్రకటించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి కే హరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే మూడు డీఏలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వాలని, 317 జీవో బాధితులకు స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలని వారు కోరారు.

బకాయ